www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 139 | సోమవారం | 17, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## మార్చిలోనే మాడుపగిలే ఎండలు

- ఈ మూడు రోజులు భగభగలే.. ఈ నెల 20 వరకు ఎండల తీవ్రతతో పాటు
- వడగాలులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచన ఆదిలాబాద్‌లో
- 41 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత 21 నుంచి అక్కడక్కడా తేలికపాటి వర్ష సూచన

హైదరాబాద్, మార్చి 16, (వార్త వేదిక సూర్య): మార్చి నెలలోనే ఎండలు మండి పోతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే వేసవిని తలపించేలా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తాజాగా రా ష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటినట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. అత్యధికంగా 41 డిగ్రీ ల ఉష్ణోగ్రత ఆదిలాబాద్ జిల్లాలో నమోదైనట్లు తెలిపింది. తెలంగాణలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణం లో ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ అలెర్ట్ జారీ చేసింది. అధిక ఉష్ణోగ్రతలతో పాటు వడ గాలులు వీచే అవకాశం ఉందని పలు జిల్లాలకు హెచ్చరికలు జారీచేసింది. మార్చి 16 నుంచి వచ్చే మూడు రోజుల పాటు ఎండలు మరింత పెరగనున్నాయని తెలిపింది. మార్చి 20 వరకు ఎండల తీవ్రతతో పాటు రాష్ట్రంలో అక్కడక్కడ వడ గాలులు వీచే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తర తెలంగా ణ జిల్లాలో ఎఫెక్ట్ అధికంగా ఉండే అవకాశం ఉంది. అదిలాబాద్, కొమురం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలతో పాటు అక్కడ వడగాలులు వీచే అవకాశం ఉంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.



## నేడు ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులు



హైదరాబాద్, మార్చి 16, (వార్త వేదిక సూర్య): రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా సోమవారం ఎస్సీ వర్గీకరణ, బీసీలకు విద్యాసంస్థల్లో , స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసే బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెడతారు. అలాగే బీసీల బిల్లును బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెడతారు. అలాగే దేవాదాయ శాఖకు చెందిన బిల్లును మంత్రి కొండా సురేఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు బిల్లును సభ్యుల ఆమోదం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రవేశపెడతారు.

కాగా సోమవారం శాసన మండలిలో ఎలాంటి బిల్లులను ప్రవేశపెట్టడంలేదు. కేవలం ప్రశ్నోత్తరాలు మాత్రమే మండలిలో జరుగుతాయి. శాసన సభల్లో బిల్లులను ఆమోదించిన అనంతరం మండలిలో ప్రవేశపెట్టనున్నారు.






# మాటిచ్చా.. ఎయిర్‌పోర్ట్ తెచ్చా

- అసెంబ్లీలో కెసిఆర్ పాపాల చిట్టా విప్పుతా
- నాపై పిల్ల కాకులను ఉసిగొల్పుడు కాదు.. దమ్ముంటే నువ్వు రా..
- లక్ష కోట్లు దోచుకున్నోడు జాతిపిత ఎట్లయితడు?
- బిఆర్ఎస్ వల్లే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం
- హరీశ్‌రావుకు ఆవగింజంత తెలివి లేదు
- స్టేషన్‌ఘన్‌పూర్ సభలో మండిపడ్డ ముఖ్యమంత్రి
- రేవంత్‌రెడ్డి రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శ్రీకారం
- ఎంఎల్ఎ కడియం శ్రీహరి నిజాయితీ గల నాయకుడని ప్రశంసల జల్లు

జనగామ, మార్చి 16, (వార్త వేదిక సూర్య): లోక్‌సభ ఎ న్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగానే వరంగల్ జిల్లాకు ఎయిర్‌పోర్ట్ తీసుకొచ్చామని సిఎం రేవం త్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు రింగ్ రోడ్డుతో పాటు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కూడా రప్పించుకోగలిగామని తెలిపారు. జయశంకర్ సార్ స్వగ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. "ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కెసిఆర్ నాపైకి పిల్లకాకులను ఉసిగొల్పుతున్నారు. దమ్ముంటే నువ్వేరా.." అంటూ రే వంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం జనగామ జిల్లా, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం, శివునిపల్లి లో జరిగిన 'ప్రజాపాలన -ప్రగతి బాట' వేదిక నుం చి కెసిఆర్ గత పాలనపై ఆయన విమర్శనాస్త్రాలు సంధించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో రూ.800 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను వర్చువల్‌గా ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. కెసిఆర్ కు టుంబ పాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పుల ఊబిలో పడిందన్నారు. విద్యుత్ శాఖ, సింగరేణి సంస్థలకు బకాయిలు పెట్టారన్నారు.

గత సర్కార్ చేసిన అప్పులకు అసలు, మిత్తి రూ.1.53 లక్షల కోట్ల అ ప్పు బ్యాంకులకు చెల్లించామని అన్నారు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని వ్యాఖ్యానించారు. అధికారం పోయిందని మాజీ సిఎం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, అసెంబ్లీకి రాకుండా 15 నెలల్లో రూ. 58 లక్షల జీతం తీసుకున్నారని అన్నారు. కెసిఆర్ పాపాల భైరవుడని, నోరు విప్పితే అబద్ధాలు చెప్పేటోడు, పీకల దాకా తాగేటోడు, లక్ష కోట్లు దోచుకున్నోడు జాతిపిత ఎలా అవుతాడని ఎద్దేవా చేశారు. భారత జాతిపిత గాంధీకి ఈయనకు పోలికేంటని ఎద్దేవా చేశారు. గాంధీజీ సాధారణ జీవితాన్ని గడిపారని, కెసిఆర్ మాత్రం వందల ఎకరాల ఫాంహౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారని దుయ్యబట్టా రు. తెలంగాణకు జాతిపిత అయ్యే అర్హతలు కొం డాలక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఉన్నాయని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావే శం ప్రారంభంలో గవర్నర్ ప్రసంగంలో చెప్పింది ఇంటర్వెల్ మాత్రమేనని, బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీలో కెసిఆర్ పాపాల చిట్టాను విప్పుతానని అన్నారు. సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావు తాడిచెట్టులా పెరిగాడు కానీ ఆయనకు ఆవగింజంత తెలివిలేదని వ్యాఖ్యానించారు.

కడియం శ్రీహరి తన కోరిక మేరకే కాంగ్రెస్‌లోకి చేరారని, ఆయనకు నియోజకవర్గ అభివృద్ధి తప్పా వేరే ఆలోచన లేదన్నారు. తన సొంత పనులకు పైరవీ చేయని నిజాయితీగల నాయకుడు కడియం శ్రీహరి అని అన్నా రు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మించనున్నామని, రూ.46 కోట్లతో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం, రూ.26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, రూ.148 కోట్లతో దేవాదుల కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణం, రూ.38 కోట్లతో పంచాయతీరాజ్ బిటి రోడ్ల నిర్మాణం, రూ.5 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణం, స్టేషన్‌ఘన్‌పూర్ గ్రామపంచాయతీని మునిసిపాలిటీగా అప్‌గ్రేడేషన్, రూ.24 కోట్లతో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మారుమూల తండాలకు రోడ్లు, బంజారా భవన్ నిర్మాణం, రూ.102 కోట్లతో మహిళా శక్తి పథకం ద్వారా ఆర్‌టిసి బస్సులు, బ్యాంక్ లింకేజీ లోన్లు, రూ.12 కోట్లతో 5 సబ్‌స్టేషన్లు, డివిజనల్ ఆఫీస్ నిర్మాణం, రూ.250 కోట్లతో 5 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రూ.35 కోట్లతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపడుతున్నట్లు తెలిపారు. తాను ఓట్లు అడగటానికి ఇక్కడికి రాలేదని, అభివృద్ధి కోసమే వచ్చానని తెలిపారు. కడియం శ్రీహరిని బలపరచాలని ప్రజలను సిఎం పిలుపునిచ్చారు.

### కడియం పట్టువదలని విక్రమార్కుడు: -మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి గురించి ఎంత చెప్పినా తక్కువేనని, ఆయన పట్టువదలని విక్రమార్కుడని వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను అప్పుల్లో ముచ్చిందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడు ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని, కానీ కెసిఆర్ రెండుసార్లు అసెంబ్లీకి వచ్చి ఆయన మాట్లాడితే ముత్యాలు రాలుతాయన్నట్లు కనీసం నోరు తెరవకుండా వెళ్లిపోయారన్నారు. కెటిఆర్, హరీశ్‌రావు చెప్పే సొల్లు మాటలను ప్రజలు ఖాతరు చేయరన్నారు. ఎన్నికల్లో ప్రజలు చెంపపెట్టులాంటి తీర్పునిచ్చినా బిఆర్ఎస్ నాయకులకు సిగ్గురాలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయన్నారు. పంటలు ఎండిపోవడం కాంగ్రెస్ తప్పుకాదని, గత ప్రభుత్వానిదేనని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు.

### కాంగ్రెస్ అంటేనే సంక్షేమం -మంత్రి సీతక్క

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇంటింటికీ ఒక్కో ఉద్యోగం అని రంగుల ప్రపంచం చూపించిన కెసిఆర్ నిరుద్యోగులను మోసం చేశారని, కానీ తమ ప్రజా ప్రభుత్వం 15 నెలల వ్యవధిలోనే 57 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. పరీక్షలు రాయకుండానే మిగతా 2లో..

## ఓయులో నిరసనలకు నిషేధ విధించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే


### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం



హైదరాబాద్, మార్చి 16, (వార్త వేదిక సూర్య): ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలకు నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు ఇవ్వడం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఉత్తర్వులు విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పాలన అందిస్తామని ఏడో గ్యారెంటీగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలోనే ఆ హామీని తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరసన తెలిపే హక్కును రద్దు చేయాలనే ఉద్దేశంతోనే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూడదంటూ అల్టిమేటం జారీ చేయడం,

ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని, ఇది ప్రజాస్వామిక హక్కులపై ఒత్తిడి తీసుకురావాలనే కుట్ర అని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో విద్యార్థులకు సరఫరా అవుతున్న భోజనంలో పురుగులు, బ్లేడ్లు లభించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శనమని వ్యాఖ్యానించారు. అలాంటి దారుణాలు, ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన ప్రభుత్వం, నిరంకుశంగా విద్యార్థుల గొంతునొక్కే దారుణ చర్యలకు పాల్పడుతోందన్నారు. నిర్బంధ పాలనతో విద్యార్థులను అణచివేయాలనే ప్రభుత్వ యత్నాలను సహించబోమని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉస్మానియా యూనివర్సిటీని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా నడిపించేందుకు చూస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కెటిఆర్ హెచ్చరించారు.


కాంగ్రెస్,బిజెపి కలిసి తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అక్షర సత్యమని తేలిపోయిందని కెటిఆర్ అన్నారు. బిఆర్ఎస్ చెప్పిందే నిజమవుతోందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాక్లులను ప్రైవేటుపరం చేసి, ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టడం, ముంచుకొస్తున్న ముప్పుకు మరో ప్రమాద హెచ్చరిక అని పేర్కొన్నారు.



## అమెరికాలో ప్రకృతి విపత్తుల బీభత్సం

అమెరికా: మధ్య, దక్షిణ అమెరికా వ్యాప్తంగా టోర్నడోలు, పెను గాలులు సృష్టించిన బీభత్సంలో ఇళ్లు ధ్వంసమయ్యాయి, పాఠశాలలు తుడిచిపెట్టుకుపోయాయి,సెమీట్రాక్టర్ ట్రెయిలర్లు పల్టీకొట్టాయి. పెను తుపానుకు కనీసం 32 మంది బలి అయ్యారు. తుపాను వల్ల బాగా దెబ్బ తిన్న వేయిన్ కౌంటీలో తన బంధువు ఇంటి వద్ద శిథిలాల్లో శుక్రవారం రాత్రి చెల్లాచెదురుగా పడి ఉన్న ఐదు శవాలను తాను, ఇతర సహాయక సిబ్బంది కనుగొన్నామని మిస్సోరి వాసి డకోటా హెండర్సన్ తెలిపార. రాష్ట్రంలో శిథిల భవనాల్లో కనీసం డజను మంది మరణించారని అధికారులు తెలిపారు. కాగా, మూడు కౌంటీల్లో ఆరుగురు వ్యక్తులు మృతి చెందినట్లు, తుపానులు తూర్పు దిశగా అలబామా వైపు కదలగా మరి ముగ్గురు శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత గల్లంతయ్యారని మిస్సిసిపి గవర్నర్ టేట్ రీవ్స్ వెల్లడించారు. అలబామాలో ఇళ్లు.. రోడ్లు ధ్వంసమయ్యాయని అధికారులు తెలిపారు. ఆర్కన్సాస్‌లో ముగ్గురు మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు.ఆర్కన్సాస్ గవర్నర్ సారాహ్ హుక్కబీ సాండర్స్, జార్జియా గవర్నర్ బ్రియాన్ కెంప్ తమ తమ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. జార్జియాలో ఇసుక తుపాను ఉద్ధృతికి శుక్రవారం కనీసం 12 మంది మరణించారు. కాన్సాస్ హైవేపై కనీసం 50 వాహనాలు ఒకదానినొకటి ఢీకొని కుప్పలుగా పేరుకుపోగా ఎనిమిది మంది వ్యక్తులు మృతి చెందారు.

## తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది:మంత్రి బండి సంజయ్



హైదరాబాద్, మార్చి 16, (వార్త వేదిక సూర్య): తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకుముందు రగుడు చౌరస్తా నుండి పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి మాట్లాడుతూ..రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ. లక్షన్నర కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై అధిక భారం మోపుతోందని మండిపడ్డారు.

బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంపై రూ. 10 లక్షల కోట్ల అప్పు భారాన్ని మోపాయన్నారు. అప్పులు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను అమ్మడానికి చూస్తోందన్నారు. కులగణన పేరుతో రాష్ట్ర ప్రజల ఆస్తిపాస్తుల వివరాలను సేకరించి, అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి రాష్ట్రంలో తుపాకీ రాజ్యం తేవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని వ్యాఖ్యానించారు.

బిజెపి ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు ఆ రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ చేసిన ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్, భూముల కుంభకోణం, కాళేశ్వరంతో సహా అన్ని స్కాముల్లో కెసిఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏదఏమైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తాము రాష్ట్రంలో అధికారంలోకి రాగానే వాళ్ల లెక్కలు తేలుస్తామన్నారు.

సిరిసిల్ల కార్యకర్తలు పోరాటయోధులని, కెటిఆర్ సిరిసిల్లకు వస్తుంటే ముందస్తు అరెస్టులు చేయించేవారని గుర్తు చేశారు. పార్టీకి, పార్టీ సిద్ధాంతాలకు ద్రోహం చేస్తే తల్లికి ద్రోహం చేసినట్లేనని, అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించామని, ఇక ముందు రాబోయేవి కార్యకర్తల ఎన్నికలేనని అన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గెలిపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక లక్ష్యంతో పనిచేసి బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## పది రోజులు జల సంరక్షణ అవగాహన కార్యక్రమాలు
### ప్రసాద్ డివిజన్ 13 జనరల్ మేనేజర్



**హైదరాబాద్,మార్చి 16(వార్త వేదిక సూర్య):** ప్రపంచ నేటి దినోత్సవం పురస్కరించుకొని మార్చి 22 నుంచి మార్చ్ 31 వరకు పది రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జలమండలి కృషి చేస్తుంది అందులో భాగంగా డివిజన్ 13 కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జల సంరక్షణ అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు ఈ సందర్భంగా డివిజన్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ సునీల్ డిప్యూటీ జనరల్ మేనేజర్స్ మేనేజర్స్ మరియు సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఆదేశానుసారం ప్రపంచ నీటి దినోత్సవాలను పురస్కరించుకొని 10 రోజులపాటు నీటి వృధాను అరికట్టేందుకు వర్షపు నీటిని వడిచిపట్టేందుకు డివిజన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నా మని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ సీఈవో డాక్టర్ చల్లా కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ, మార్చి 16(వార్త వేదిక సూర్య):** వివిధ అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చికిత్స పొందిన 34 మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిది సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా మంజూరు అయిన 9,45,000/- విలువ గల చెక్‌లను నల్గొండ



పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ" ముఖ్యమంత్రి సహాయనిధీ సీఎంఆర్ఎఫ్ పథకం వలన నిరుపేదలకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు సహాయం అందుతుందన్నారు. నిరుపేద ప్రజలకు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు.

## కేటీఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం


**చౌటుప్పల్, మార్చి 16(వార్త వేదిక సూర్య):** అసెంబ్లీ స్పీకర్ పట్ల సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అసభ్యకరంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ చౌటుప్పల్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. స్పీకర్ పట్ల జగదీష్ రెడ్డి వ్యవహరించిన తీరును వారు తీవ్రంగా ఖండించారు. జగదీష్ రెడ్డి




సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్, మండల, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సురవి నరసింహ, మోగుదాల రమేష్ ఉడుగు శ్రీనివాస్, బొడిగె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన రవన్న...

**నాంపల్లి, మార్చి 16(వార్త వేదిక సూర్య):** ఈ రోజు నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి మాల్ జయ ఫంక్షన్ హాల్లో జరిగిన శ్రీకాంత్ గౌడ్,సాహితీ ల వివాహానికి హాజరై వధవరులను ఆశీర్వదించి అనంతరం చింతపల్లి లో గల కె ఎస్ వి గార్డెన్ లో జరిగిన



తుంగపాడు మాజీ సర్పంచ్ దండిగా అలివేలు నరసింహ ల కుమారుడు నరేందర్ శ్రావణీ ల వివాహానికి హాజరై వధవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి వట్టి కోటి నరేష్, శ్రీ చలిదోన లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మాజీ చైర్మన్ చిలుకూరి దశరథ, నేతల్ల కొండల్, కోన్ రెడ్డి ఏడుకొండలు,నక్క శ్రీనివాసులు, గోర్లా జయంత్, కసిరెడ్డి రఘు, దండిగా ఈదయ్య , నేతల శ్రీను, దూదిమెట్ల నరేష్, వడ్లకొండ యాదయ్య తదితరులు ఉన్నారు.

## నీటి దాహార్తిని తీర్చడానికి మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు ప్రారంభం

**దేవరకొండ, మార్చి 16(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక హైదరాబాద్ రోడ్డు నందు గల వినాయక నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును ప్రారంభించి కాలనీ వాసులకు తాగు నీటిని విడుదల చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్



## శ్రీరామ ట్రేడర్స్ అండ్ పెయింట్స్ హార్డ్వేర్ షాపును ప్రారంభించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ,మార్చి 16(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు శ్రీరామ ట్రేడర్స్ అండ్ పెయింట్స్ హార్డ్వేర్ షాపును ప్రారంభించి షాపు యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఎమ్మెల్యే ను షాపు యజమాన్యం కలగోని రమేష్ గౌడ్ ఎం లక్పతి నాయక్ శాలువాతో సత్కరించినారు ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ యువత ప్రైవేట్ రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు స్వయంకృషితో యువత ఎదగాలని ఆయన అన్నారు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి పథకాలను ఉపయోగించుకొని మరింత అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ చైర్మన్ జమున మాధవరెడ్డి నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్ కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ పిసిసి సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధ రెడ్డి కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి కొండమల్లేపల్లి మాజీ జెడ్పిటిసి సలహాదారులు యుగంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి కొండమల్లేపల్లి మాజీ సింగల్ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్ దేవరకొండ మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్ ధోనియాల మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ చింతకుంట్ల మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీనివాస్ చిన్న అడిసర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు పేర్వాల మాజీ ఎంపీటీసీ పేర్వాల వెంకటయ్య శ్రీరామదాసు రవీందర్ గుమ్మడవెల్లి మాజీ ఎంపిటిసి సైదులు కొండమల్లేపల్లి మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు కొండమల్లేపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి శ్రీరామ ట్రేడర్స్ యజమాన్యం కలగోని రమేష్ గౌడు ఎం లక్పతి నాయక్ కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ చింతకుంట్ల గ్రామం ప్రజలు కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కైసర్ ఖాన్ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

మొదటగా షాపులో కొనుగోలు చేసిన చింతకుంట్ల మాజీ సర్పంచ్ పంది రుద్రమ శ్రీనివాస్ రెండో కొనుగోలుదారులైన కొండమల్లేపల్లి



మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి కొనుగోలు చేసినారు షాపు యజమాన్యం కొనుగోలుదారులకు శుభాకాంక్షలు తెలిపినారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదింటికి వరం

### - దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, మార్చి 16(వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు (ముదిగొండ రోడ్డులో గల )కార్యాలయంలో నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు సంబందించిన 173మంది బాధితులకు మంజూరైన 30 లక్షల రూపాయల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు.

సీఎం సహాయనిధి పథకం కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు. ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ



సహాయం అందించే ఈ విధానం రాష్ట్రంలోనే ప్రత్యేకమైనదని వారు అభిప్రాయపడ్డారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు ప్రభుత్వం పెంచింది అన్నారు.

అనంతరం కొండమల్లేపల్లి మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారాక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోంతం అలివేలు సంజీవ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు దేవరకొండ,మండల పార్టీ అధ్యక్షులు, నేరడగుమ్ము మండల అధ్యక్షు లోకసాని కృష్ణయ్యలు పీఏ పల్లి మండల అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఉట్కూర్ వేమన రెడ్డి మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేనెంబర్ 115 భూమిలో పేదలందరికీ ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య డిమాండ్

**దేవరకొండ, మార్చి 16(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సర్వేనెంబర్ 115 భూమిలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం రోజున ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలు నుండి గుడిసెలు వేసుకొని నివాసముంటున్న భూమిలో కొంతమందికి పట్టాలు ఇవ్వలేదని వెంటనే పట్టాలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పేరుతో నిర్మిస్తున్న ఇండ్లను కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో, 25 సంవత్సరాలుగా పేదలు ఎదుర్కొంటున్న మంచినీటి విద్యుత్ డ్రైనేజీ రోడ్ల నిర్మాణం చేయాలని కోరారు మల్లెపల్లి మండల కేంద్రంలో



కొన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా పాత ఊరిలో రోడ్లు డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందని అలాగే వినాయక నగర్ లో బండ మీద మంచినీటి సమస్య ఏర్పడిందని దీని మూలంగా ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు.
ఈ గ్రామంలో కొంతకాలంగా ఉపాధి హామీ పనులు కల్పించడం లేదని వెంటనే ఉపాధి పనులు ప్రారంభించి గ్రామంలో జాబు కార్డు ఉన్నవారందరికీ పని కల్పించి ఆదుకోవాలని పరిశీలన బృందం దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న సంతలో రైతుల కోసం సంతకొచ్చే ప్రజల కోసం కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ముఖ్యంగా నీరు నీడ సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా ఈ గ్రామంలో చాలా మంది పేదలకు చాలాసార్లు దరఖాస్తులు పెట్టుకున్న నేటికీ ఇవ్వడం లేదని అర్హులైన పేదలందరికీ పెన్షన్లు ఇవ్వాలని అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 24న ఎంఆర్ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మండల కార్యదర్శి మొగుళ్ళ శ్రీనివాస్ మాజీ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావాలి కృష్ణయ్య.సత్యనారాయణ చారి.బి లక్ష్మమ్మ.జీ రమాదేవి శంకరాచారి నార బత్తుల వెంకటయ్య,గుంటోజు సుజాత. కలమ్మ.నిషిత తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపనలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, మార్చి 16(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వివిధ కాలనిలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు.అనంతరం కొండమల్లేపల్లి మండల పరిధిలోని జానిగాని తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. రాష్ట్రంలో గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.

గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే







విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి, జీవన్,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ దోనాల మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ శ్రీరామదాసు రవీందర్ కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్ కైసర్ ఖాన్ గుమ్మడవెల్లి మాజీ ఎంపిటిసి సైదులు చింతకుంట్ల మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీనివాస్ చిన్న అడిసర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు ఎంపీడీవో బాల్ రెడ్డి కొండమల్లేపల్లి ఈవో డాకు నాయక్ కొండమల్లేపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి ,యువ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,అధికారులు తదితరులు కార్య క్రమంలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్

**దేవరకొండ,మార్చి 16(వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం మాల్ జయ పంక్షన్ హాల్‌లో మా న్యూస్ శంకర్ గౌడ్ బామ్మర్ది బైరుపద్మ,పాండు గౌడ్ కుమారుడు శ్రీకాంత్ గౌడ్‌మౌనిక గార్ల వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్,రాజు,మోగుతాల దుర్గయ్య,ముద్దం తిరుపతి,రవి నాయక్, నర్సింహా నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు అదే విధంగా చింతపల్లి మండలం పోలేపల్లి రామ్ నగర్ కు చెందిన ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్లో మాడుగుల మండల మాజీ ఎంపీపీ శంకర్



నాయక్ కూతురు నందిని కేతన్ లోకేష్ రాథోడ్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్ ఈ కార్యక్రమంలో జగన్ శీను నాయక్ రాజు నాయక్ నరసింహ నాయక్ మోతీరాం రవి నాయక్ పాండు ఆకాష్ జైపాల్ నాయక్ తదితరులు కార్యక్ర మంలో పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..

**పాలకుర్తి,మార్చి 16(వార్త వేదిక సూర్య):** పాలకుర్తి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు

ఈ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవారుప్పాలల మండలాలకు చెందిన 76 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 26,80,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ మరియు వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా మోతె విక్రమ్

**తొర్రూర్, మార్చి 16(వార్త వేదిక సూర్య):** తొర్రూరు పట్టణ కేంద్రం లోని పద్మశాలి బజారులో ఆదివారం తొర్రూరు పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన రేగొండ వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా మోతె విక్రమ్, ప్రధాన కార్యదర్శి పెండెం వెంకన్న, కోశాధికారిగా మోతె శ్రీనివాస్ లను ఆ సంఘం పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఈసందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పద్మశాలి కులస్తులకు ప్రభుత్వం నుండి రావలసిన అన్ని సంక్షేమ పథకాలు అందజేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పెండెమ్ రమేష్, పెండెం పెద్ద ఉప్పలయ్య, జంజిరాల నాగరాజు, జిల్ల అశోక్, సదాశివుడు, పెండెం చిన్న ఉప్పలయ్య, కొండబత్తుల శ్రీనివాస్, జంజిరాల శ్రీనివాస్, తాటి జగదీష్, చంద రాజు, వెలిగేటి నాగేందర్, మోతె సురేష్, తాటి నాగరాజు, మోతె లక్ష్మణ్, మార్గం ఉపేందర్, మోతె సోమన్న, జంజిరాల ఉపేందర్, రేగొండ రామకృష్ణ, పాము వెంకట సోములు, బత్తుల జనార్ధన్, కొండబత్తుల ఈశ్వర్, చందా సోమనాథం, రేగొండ రవి, ఉపేందర్, వెలిగేటి సత్యం, పంపాన మహేష్, తుమ్మ కుమార్, దుస్స వెంకటయ్య, జంజిరాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్‌కు తెలంగాణ ఉద్యమకారుల సంఘం వినతి

**సికింద్రాబాద్, మార్చి 16(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లురి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో...గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశం తెలంగాణ ఉద్యమకారులకి 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ మంజూరు చేస్తామని హామీలు ఇవ్వటం జరిగింది. కాని నేటి వరకు ప్రారంభించలేదు.



నేటి నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారుల హామీల అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం నుండి అమలు కై స్పష్టమైన ప్రకటన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి గారు ప్రకటించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సికింద్రాబాద్ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారిని వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ దయానంద్ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఆర్కే భూపాల్ గ్రేటర్ సభ్యులు జగన్ యాదవ్ 1969 ఉద్యమకారుడు శివకుమార్ నేత స్థానిక ఉద్యమకారులు గౌడ్ శ్రీను టీవీ శ్రీను లాల లలిత పోచమ్మ జాన్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాబార్డ్ సహకారంతో మీట్ అవుట్ లెట్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**తొర్రూర్,మార్చి 16(వార్త వేదిక సూర్య):** పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మామిడాల యశస్వినిరెడ్డి నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసినటువంటి మీట్ అవుట్ లెట్ షాపుని వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని యాదవ కమ్యూనిటీ మహిళలను గుర్తించి వారికి గొర్రెల పెంపకంపై శిక్షణ ఇచ్చిన అనంతరం వారి చేత ఈ మీట్ అవుట్ లెట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పడుతున్నటువంటి నబాడ్ అధికారులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు మహిళలు వ్యవసాయ పనులే కాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలైనటువంటి చీపేరింగ్ పాల ఉత్పత్తి కార్యక్రమాలలో పాల్గొని వారు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఈ సందర్భంగా మహిళలకు సూచించారు. తొర్రూరు పట్టణంలో



నాణ్యమైనటువంటి మటన్ని ప్రజలకు అందించడం సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమంలో నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మొదటగా చీప్ రీడింగ్ పై 20 రోజులపాటు శిక్షణ అనంతరం వారికి ఫార్మర్ ప్రొడ్యూసర్ షిప్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గా ప్రమోట్ చేయడం జరిగింది అనంతరం వారి ద్వారా ఈ యొక్క మటన్ షాపును ఏర్పాటు చేయడం జరిగినది మహిళలు నబాడ్ సహకారాన్ని అందిపుచ్చుకొని వారు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఈ సందర్భంగా మహిళలకు సూచించారు... ప్రమోట్ ఆర్గనైజేషన్ అయినటువంటి సాయి స్వచ్ఛంద సంస్థ ఇంత చక్కగా కార్యక్రమమును నిర్వహించినందుకు ఏసియన్ వారి యొక్క స్టాఫ్ కి బృందానికి అభినందనలు తెలిపినారు ఈ కార్యక్రమంలో నరసింహులపేట ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టర్ కిషన్ సీఈవో పరిషయ్య తొర్రూర్ షీప్ డ్రైవింగ్ జంగం అశోక్ సి.ఓ మంగళపల్లి సైదులు తొర్రూర్ పట్టణ ప్రజా ప్రతినిధులు అయినటువంటి మాజీ చైర్ పర్సన్ కౌన్సిలర్స్ మరియు జెడ్పి ఫ్లోర్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో నెలకొన్న సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్‌బి నగర్, మార్చి 16(వార్త వేదిక సూర్య):** హయత్ నగర్ డివిజన్ కమర్షియల్ టాక్స్ కాలనీ నందు జైహింద్ పార్కు వద్ద ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ముందుగా చుట్టుపక్కల కాలనీవాసులు సుధీర్ రెడ్డి దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. అనంతరం చుట్టుప్రక్కల కాలనీలు అయిన బ్లడ్ బ్యాంక్ కాలనీ, సిటిఓ కాలనీ,ఖాది బోర్డు కాలనీ,కమర్షియల్ టాక్స్ కాలనీ,వాసవి కాలనీల వాసులకు సరైన డ్రైన్ ఔట్ లేట్ లేక మురుగునీరు మొత్తం రోడ్ల మీద పొంగిపొర్లుతున్నాయి అన్నారు.అలాగే



మంచినీటి సౌకర్యం,సీ.సీ.రోడ్లు,కరెంటు స్తంభాలు నిర్మించాలని కోరారు.అలాగే ముఖ్యంగా జైహింద్ పార్క్ పూర్తి అయి దాదాపు ఒక సంవత్సరం క్రితం పూర్తి కగా,గత కొన్ని రోజుల క్రితం బి ర్ స్ నాయకులు చేసిన పోరాటం వల్ల పార్క్ ప్రారంభం జరిగింది అని గుర్తు చేశారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పార్క్ ప్రారంభం కావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మురుగునీరు పోవడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం



చేయడం జరిగిందని తెలిపారు.అతి త్వరలోనే నూతన డ్రైన్స్ నిర్మించడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.డ్రైన్స్ నిర్మించాక మంచినీరు, రోడ్లు నిర్మించడం జరుగుతుంది తెలిపారు.అలాగే ఎక్కడెక్కడ కరెంటు స్తంభాలు అవసరమో గుర్తించి తగు స్తంభాలు ఏర్పాటు చేసి,స్ట్రీట్ లైట్స్ వెయిస్తామని తెలిపారు.అలాగే నియోజకవర్గ పరిధిలోని శివారు ప్రాంతాల్లో ఉన్న కాలనీవాసులకు మౌళిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యం అని అన్నారు. 118 జీ.ఓ.విషయంలో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.రెండు రోజుల క్రితం మేము అన్ని పార్కుల్లో పర్యటించనప్పుడు ప్రజలు మమ్మల్ని మిగతా కన్వియన్స్ డీడ్ లు కూడా ఇప్పించాలని కోరరు.అని విషయంలో మేము ముఖ్యమంత్రి ని కలుస్తాము అని చెప్పగానే,ఈ విషయం తెలుసుకున్న మధుయాష్కీ వెంటనే మరుసటి రోజు మార్నింగ్ వాక్ పేరిట అని కాలనీ నందు పర్యటించి నేను కూడా ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్తా అని చెప్పడం విడ్డూరం అని అన్నారు.ఇలాంటి కాంగ్రెస్



ప్రభుత్వం కావాలని మిగతా కన్వియన్స్ డీడ్ ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని అన్నారు.దీనికి పూర్తిగా నైతిక బాధ్యత కాంగ్రెస్ పార్టీ భరించాల్సి ఉంటుందని,కావున ప్రజా ఆందోళనకు గురికావొద్దు అని అంటే వెంటనే మిగిలిన వారికి కన్వియన్స్ డిడ్ లు ఇవ్వాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,మాజీ అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్,సీనియర్ నాయకులు మల్లీశ్వరి రెడ్డి,భాస్కర్ సాగర్,గుజ్జ జగన్ మోహన్,పరమేష్,యనాల కృష్ణ రెడ్డి,సైలాబ్,నగేష్,లక్ష్మణ్,సందీప్,మనోజ్, వివిధ కాలనీల అధ్యక్షులు వెంకటేశ్వర్లు,నర్సింహారెడ్డి,గణేష్ రెడ్డి,రవి మరియు అన్ని విభాగాల ముఖ్య నాయకులు,మహిళ నాయకురాలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్న బి.ఆర్.ఎస్. నాయకుల తీరు మార్చుకోవాలి..

**పెద్ద శంకరంపేట, మార్చి 16(వార్త వేదిక సూర్య):** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో టి. పి. సి. సి. అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్, ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి పట్ల టమ ,బి.ఆర్.ఎస్. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో



ఏక వచనంతో మాట్లాడి సభ మర్యాదలను మంట తెలిపారు.

అలాగే బీ.ఆర్.ఎస్ .పార్టీ ఒక దళిత నాయకుడు సభాపతిగా ఉండడం ఇష్టం లేక వారు ఓర్వలేక దళిత నాయకులపై మరియు దళితులపై చిన్న చూపు చూస్తున్న ఈ బి.ఆర్.ఎస్ .పార్టీ నాయకుల తీరును నిరసిస్తూ కే.టీ.ఆర్. మరియు జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను పెద్దశంకరపేట మండల పట్టణ చౌరస్తాపై ధగనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రాయిని మధుసూదన్ మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ .నాయకులు దళితుల పట్ల చిన్నచూపు మానుకోవాలని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దళితులను చిన్నచూపు చూసిందని ఏకవచనం వ్యాఖ్యలు మానుకోవాలని లేనిచో మునుముందు ప్రభావాలు తీవ్రంగా ఉంటాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు భవాని నరసింహ చారి,రాజేందర్ గౌడ్, నారా గౌడ్, సుభాష్ గౌడ్, దాచా సంగమేశ్వర్, సాయి రెడ్డి, సత్యనారాయణ దొర, పెర్మల్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు హరిప్రసాద్ రెడ్డి. జాంగిర్, భాను గౌడ్, మహేష్ గౌడ్,మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**పెద్ద శంకరంపేట, మార్చి 16(వార్త వేదిక సూర్య):** పెద్దశంకరంపేట పట్టణ కేంద్రంలో మండలంలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శంకరంపేట మండలంలోని అన్ని గ్రామాలకు గత ప్రభుత్వంలో జమ్మికుంట, చీలపల్లి, ఆరేపల్లి, గోపన వెంకటాపూర్, వెంకటాపూర్ కు ఎన్నో సంవత్స రాల నుండి ఎవరు కూడా బీటి రోడ్డు మంజూరు చేయకున్న తాను మంజూరు చేసిన బీటీ రోడ్డు పనులను ఆపివేశారని చెప్పారు. దళితులకు గతం ప్రభుత్వంలో దళిత బంధు వచ్చి వారి అకౌంట్లో కొంత అమౌంటు మంజూరు అయి ఉన్న కానీ ప్రస్తుత



కోళ్లపల్లి బూరుగుపల్లి నుండి దానంపల్లి వరకు, మాడిశెట్టి పల్లి, శివాయ పల్లి, వీరోజిపల్లి, కొత్తపేట గ్రామాలకు బీటి రోడ్లు మంజూరు చేయించామని కానీ ప్రస్తుత ప్రభుత్వం వాటన్నిటినీ క్యాన్సల్ చేసిందని ఒక్క కొత్తపేట కు మాత్రం మళ్ళీ కొత్తగా మంజూరు చేశారని చెప్పారు.

మండలంలోని. కమలాపూర్, బూరుగుపల్లి, మల్కాపూర్ తండాలకు కూడా వీటి రోడ్లు మంజూరు చేయగా వాటన్నింటినీ కూడా క్యాన్సల్ చేశారని చెప్పారు. కట్టెల ప్రభుత్వం దళితులకు చిన్న చూపు చూస్తుందని వాటిని వెంటనే విడుదల చేయాలని చెప్పారు

గత ప్రభుత్వంలో ప్రభుత్వ పట్టాలు పొందిన గృహలక్ష్మి పథకం కింద మంజూరు అయిన నిరుపేదల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయిందని.. మహిళలకు పూర్తిగా మోసం చేసిందని దుయ్యబట్టారు.



## ఆడపిల్లలకు చదువు ఎంతో ముఖ్యం

**- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**సికింద్రాబాద్, మార్చి 16(వార్త వేదిక సూర్య)** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆడపిల్లలకు చదువు ఎంతో ముఖ్యమని తల్లిదండ్రులు తమ పిల్లల చదువు విషయంలో రాజీపడవద్దని, చదువు తోనే పిల్లల భవిష్యత్ ఆధారపడి ఉందని కేంద్ర బొగ్గు, గనుగుల శాఖ మంత్రి వర్యులు గంగరాపు కిషన్ రెడ్డి అన్నారు.

గాంధీనగర్ సురభి బాలవిహార్ స్కూల్ దగ్గర ఎస్ఆర్ కె గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఉదాన్ ఉత్సవ్ -2025 ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ శాసన సభ్యులు ముఠా గోపాల్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ బి.జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మృతి

### - నివాళులర్పించిన మాజీ వైస్ ఎంపీపీ బద్దుల

**రామన్నపేట, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
మండలంలోని బోగారం గ్రామానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మేడి యాదయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గోగు వెంకటరమణ, మాజీ వార్డ్ నెంబర్ అంతటి మల్లేష్, మధ్యపురి సత్యనారాయణ, చెరుకు రాజు,కూనూరు శ్రీకాంత్, కూనూరు నాని, మేడి కృష్ణ, మేడి రామలింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి రథోత్సవం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి రథోత్సవం కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు. పూలతో అలంకరించిన రథంపై ఉత్సవమూర్తులను ప్రతిష్టించి ప్రధాన వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.మహిళలు కోలాట ప్రదర్శనలు, అందర్నీ ఆకట్టి కున్నాయి. భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ మొక్కు లు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తడక వెంకటేష్ , సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, తడక రమేష్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ , భారత లవ కుమార్, నాయకులు భోగభానుమతి విష్ణు , అంక మురళి, కుక్క దానయ్య, చింతల శ్రీశైలం, ఆలయ చైర్మన్ అంకం వినోద్, మాజీ కౌన్సిలర్ మోటే రాజు రజిత, నాయకులు సామల మల్లారెడ్డి, మెరుగు యతీ నందం, మద్ది బాల్ రెడ్డి, గంగిడి ఆనంద్ రెడ్డి, ధర్మకర్తలు మోటే మహేష్, చేరాల సుధీర్,ఏశాల మురళి, కూరపాటి బాబు,నాగయ్య, సుభాష్, బాలాజీ, ముత్యాలు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేయాలి

**వలిగొండ, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని అసంబ్లీ నుండి భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సతి రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ




ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమా వేశాలలో శాసన సభ సాంప్రదాయాలను ఉల్లంఘించి దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానపరిచిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ని బర్తరప్ చెయ్యాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ మంత్రి కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల ఫ్లెక్సీ ని దగ్ధం చేశారు.

ఈ కార్యక్రమంలో నూతి రమేష్ రాజ్, పలుసం సతీష్ గౌడ్, బద్దం సంజీవ రెడ్డి,గరిసె రవి, కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ, కొండూరు భాస్కర్, కొండూరు సాయి, బుగ్గ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి

### - ఎం.పి.ఎస్.అధ్యక్షుడు నవీన్

**మోత్కూరు, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణధాతలుగా నిలవాలని మాతృదేవోభవ, పితృదేవోభవ సంస్థ(ఎం.పి.ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు కురిమేటి నవీన్ పిలుపునిచ్చారు. ఆదివారం నవీన్ మోత్కూరులో



విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం నాడు నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రిలో సి.హెచ్.లక్ష్మయ్య అనే పేషేంట్‌కు బి.పాజిటివ్ రక్తం అవసరం ఉండగా మిర్యాలగూడ ఫ్రెండ్స్ ఫౌండేషన్ కార్యదర్శి లింగరాజు ఇచ్చిన సమాచారం మేరకు కామినేని ఆసుపత్రికి వెళ్లి బాధితుడు లక్ష్మయ్యకు రక్తదానం చేసినట్లు నవీన్ తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఇప్పటికి 39 సార్లు రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడానని చెప్పారు. 18 ఏళ్ల వయస్సు నిండి ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునని అన్నారు.



## కెటిఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం చేసిన కాంగ్రెస్

**ఆత్మకూరు (ఎం), మార్చి 16(వార్త వేదిక సూర్య):**
మండల కేంద్రం ప్రధాన రహదారిపై బిఆర్ స్ ఎమ్మెల్యేలు కెటిఆర్, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలను దహనం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బిఆర్ఎస్ ఎంఎల్ఏలు కెటిఆర్, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి లు అనుచిత వాక్యాలు చేయడం జరిగింది. వారు బెశరత్‌గా స్పీకర్ ప్రసాద్ కి క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా వారి శాసన సభ సభ్యత్వం ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు,తాజా మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మా రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దొంతర బోయిన నవ్య భాస్కర్, నాయకులు కట్టే కొల అబ్బాసాయులు గౌడ్,పాశం వెంకట్ రెడ్డి,కానుకుంట్ల యాదగిరి,అబ్దుల్ మజీద్,కోరే మల్లేశం, తొండల అనిల్, కూరెళ్ల అనిల్, గుండేగాని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే బెల్టుల ప్రధానం

**మోత్కూరు, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
కరాటే నేర్చుకోవడం వలన క్రమశిక్షణ ఆత్మ రక్షణ, శారీరక దారుడ్యతతో పాటు విద్య,ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్లు




పొందే అవకాశాలు ఉన్నాయని స్టాండర్డ్ సిటి రియా ఇంటర్నేషనల్ కరాటే గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు , సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్, సాయి చైతన్య ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బుర్రెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు స్టోన్డోడు చుటూరియో ఇంటర్నేషనల్ కరాటే డూ ఆధ్వర్యంలో స్థానిక సాయి చైతన్య ఉన్నత పాఠ శాల ఆవరణంలోకరాటే విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ టెస్టులు నిర్వహించి కరాటే బెల్టులు ప్రధానం చేశారు. కరాటేలో ప్రతిభ సాధించిన విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సెకండ్ దాన్ విభాగంలో పి.మచ్చేందర్, పి.నిఖిల్ బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఏం మనుతేజ్ ,ఏ రాకేష్ ఈ.అఖిల్ తేజ్ బ్లూ బెల్స్ విభాగంలో ఆర్ సాన్విత కే.రామ్ చరణ్ గ్రీన్ బెల్ట్ విభాగంలో సి.హెచ్ హరికృష్ణ సాధించారు ఆరెంజ్ బెల్ట్ విభాగంలో జే వెంకటేష్ బి శాంతి,ఎస్ రోహిత్ సాధించారు వివిధ విభాగంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థి,విద్యార్థులను స్థానిక కరాటే కొచ్ లు పురుగుల శ్రీను , బుర్ర సంతు, కనుక రాజు లు అభినందించారు.



## యువత కష్టపడి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### గ్రూప్-2 స్టేట్ ర్యాంక్ సాధించిన సాయి కృష్ణారెడ్డిని సన్మానించిన ప్రముఖులు

**మోత్కూరు, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
యువత కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రముఖ వ్యాపారవేత్త ఏగమాటి రాంరెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి అన్నారు. ఇటీవల గ్రూప్ 2 లో రాష్ట్రస్థాయిలో 11వ, ర్యాంక్ సాధించిన మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన గుర్రం సాయి కృష్ణారెడ్డి, అతని తల్లిదండ్రులు స్వరాజ్యం, మోహన్ రెడ్డి లను ఆదివారం నాడు స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ కుటుంబా నికి చెందిన సాయి కృష్ణ రెడ్డి తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా కష్టపడి చదువుకొని గ్రూప్ 2లో రాష్ట్రస్థాయిలో 11వ, ర్యాంక్ సాధించడం అభినందనీయమ న్నారు. సాయి కృష్ణారెడ్డి మరింత ఉన్నత స్థానాలకు చేరుకొని తల్లిదండ్రులకు, తాను జన్మించిన స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ ముప్ప వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ముప్ప తిరుమల్ రెడ్డి, గనగాని నర్సింహ్మ ,మొగుల్లపల్లి సోమయ్య,మెట్టు మంగేష్, కొప్పుల కరుణాకర్ రెడ్డి, బద్దం రామనర్సింహారెడ్డి, గౌరు సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, గడ్డమీది రమేష్, సోమ వెంకన్న, బిళ్లకంటి సోమిరెడ్డి, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

### - అమ్మవారికి మొక్కులు చెల్లింపు - వెల్లంకి తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

**రామన్నపేట, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి ఆశీస్సులతో వెల్లంకి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించా లని గ్రామ తాజా మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. వెల్లంకి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రైతులు వేసిన పంటకు నీరు లేక ఎండిపోతున్నాయని రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని అమ్మవారి ఆశీస్సులతో నీరు అంది పంట చేతికి వచ్చే విధంగా చూడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ వరికుప్పల బాబు రావు, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, వరికుప్పల శంక రయ్య, వరికుప్పల సత్తయ్య, వరికుప్పల శ్రీశైలం, వరి కుప్పల గోవర్ధన్, వరికుప్పల మల్లేష్, వరికుప్పల విజయ్, వరికుప్పల శ్రీనివాస్, వరికుప్పల కాశీరాం, వరికుప్పల భాస్కర్, పాశం సతీష్ రెడ్డి, ఈసం ప్రభాకర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.






## తుంగతుర్తి జరిగే కృతజ్ఞత సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు, మార్చి 16 (వార్త వేదిక సూర్య):**
ఎస్.సి.వర్గీకరణ, బీసీ కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో అమోదం చేయడంపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్ ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో కృతజ్ఞత సభ కు మోత్కూరు




మున్సిపల్ కేంద్రం తోపాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు బయలు దేరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, స్థానిక నాయకులు బయ్యని రాజు, పల్లపు సమ్మయ్య మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి యాదయ్య, కస్తూరి వీరాస్వామి, కొమ్ము సంతోష్, ఎర్రవెల్లి కిరణ్ , మల్లయ్య ,రవి తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### - సింగిల్విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి

**రామన్నపేట, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
రైతులకు అందిస్తున్న పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట సహకార సంఘ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘంలో ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ రుణమాఫీ అయిన అన్నదాతలకు కొత్త రుణాలు మరియు కొత్తగా కావలసినవారు కూడా ఈనెల 20వ తేదీ వరకు రుణాలు పొందాలని కావున అవసరం ఉన్న రైతులు గడువులోపు సరియైన పత్రాలు జతచేసి రుణాలు పొందాలని ఒక ప్రకటనలో తెలిపారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### - అండగా నిలబడిన నిర్నెంల జాంబవ మహాసేన

**రామన్నపేట, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
మండలంలోని నిర్నెంల గ్రామానికి చెందిన నోముల లక్ష్మమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. జాంబవ మహాసేన నిర్నెంల ఎల్లవేళలా నిరుపేదలకు అండగా ఉండి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తామని హామీ ఇచ్చి,



వారి కుటుంబానికి రూ.12000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, చిప్పలపల్లి రవీందర్, నోముల నారాయణ, నోముల సుదర్శన్, ముత్యాల శివ, నోముల విష్ణు, నోముల నరసింహ, నోముల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 16-03-2025, ఆదివారం**

### శ్రీస్వామి వారి ఆదాయము రూ: 68,33,880/-

**శ్రీ స్వామి వారికి 2600 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 1,30,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 5,27,200/- |
| కైంకర్యములు | - | 1000/- |
| సుప్రభాతం. | - | 29,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 4,05,600/- |
| వ్రతాలు | - | 1,80,000/- |
| వాహన పూజలు | - | 23,000/- |
| VIP దర్శనం | - | 7,65,000/- |
| ప్రచారశాఖ | - | 29,300/- |
| పాతగుట్ట | - | 61,870/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 6,37,000/- |
| యాదఋషి నిలయం | - | 2,34,911/- |
| సువర్ణ పుష్పార్చన | - | 1,09,316/- |
| శివాలయం | - | 11,000/- |
| శాశ్వత పూజలు. | - | 12,500/- |
| పుష్కరణి | - | 1,500/- |
| ప్రసాదవిక్రయం | - | 18,42,320/- |
| లాకర్స్ | - | 440/- |
| అన్నదానం | - | 16,451/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 19,20,572/- |
| ఇతరములు | - | Nill/- |






# మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మ దగ్ధం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 16(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమాన పరిచినందుకు నిరసనగా భూదాన్ పోచంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంన నాయకులు నేతాజీ ప్రధాన చౌరస్తా వద్ద రాష్ట్ర మాజీ మంత్రులు కేటీఆర్, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను ఆదివారం దహనం చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేశారు.

దళితుల పక్షాన నిల చింది కాంగ్రెస్ పార్టీనని, దళితులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, తడక వెంకటేష్, మర్రి నరసింహారెడ్డి, నాయకులు కాసుల అంజయ్య, ఫకీరు నర్సిరెడ్డి ,పడమటి భూపాల్ రెడ్డి, చింతల శ్రీశైలం, కుక్క కుమార్, సీత సుధాకర్ , కీర్తి సంజీవ, దాసర్ల జంగయ్య, మెరుగు శశికళ, ఇబ్రహీంపట్నం అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుండాల, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
గుండాల మండలం వంగాల గ్రామానికి చెందిన చిప్పలపల్లి శంకర్ జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విధులు నిర్వహిస్తూ గుండాల మండలం పాచిల్ల .గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై శంకర్ అకాల మృతి చెందారు. ఆయన అకాల మృతి పట్ల దేవరుప్పుల వి.ఆర్.ఏ.సంఘం ఆధ్వర్యంలో శంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ,సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ..వి.ఆర్.ఏ ఆధ్వర్యంలో సేకరించిన రూ..11వేలు శంకర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల వి.ఆర్.ఏ సంఘం పూర్వ అధ్యక్షుడు పాలడుగు సంజీవ, ఉపాధ్యక్షుడు సి.హెచ్.యాదగిరి, ప్రధాన కార్యదర్శి దొంతి యాదగిరి, కోశాధికారి సదాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిపై ప్రకటించిన సస్పెన్షన్ ఎత్తివేయాలి

**వలిగొండ, మార్చి 16 (వార్తా వేదిక సూర్య):**
మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిపై అసంబ్లీలో ప్రకటించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసంబ్లీ సమావేశాలలో



మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సభా సాంప్రదాయాలను గౌరవిస్తూ పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకిటించిన హామీలను ప్రశ్నిచడంతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమాన పరిచారని ప్రభుత్వం అసంబ్లీ నుండి సస్పెండ్ చేశారు.ప్రభుత్వం ఎవరి సూచనలు పాటించకుండా ఏక పక్షంగా సస్పెండ్ చేశారని వెంటనే పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అఫ్రోజ్, పబ్బు స్వామీ, కొండూరు వెంకన్న పోలేపాక సత్యనారాయణ, పలుసం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేయాలి

**వలిగొండ, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని అసంబ్లీ నుండి భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సతి రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో శాసన సభ సాంప్రదాయాలను ఉల్లంఘించి దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి



అవమానపరిచిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ని బర్తరప్ చెయ్యాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ మంత్రి కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల ఫ్లెక్సీ ని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్ రాజ్, పలుసం సతీష్ గౌడ్, బద్దం సంజీవ రెడ్డి,గరిసె రవి, కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ, కొండూరు భాస్కర్, కొండూరు సాయి, బుగ్గ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**తుర్కపల్లి, మార్చి 16(వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో కొండాపూర్ గ్రామ బీఆర్ఎస్ యువజన నాయకుడు ముత్యాల వినయ్, ఉదయలక్ష్మిల వివాహ వేడుకల్లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, కొండాపూర్ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోనే జహంగీర్, నాయకులు ఓర్సు బిక్షపతి, గోనె దుర్వాసులు, తూటి నవీన్ ,తూటి స్వామి ,తదితరులు పాల్గొన్నారు.



# ఎండిపోయిన ప్రతి ఎకరం వరి పంటకు 30 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**

**యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
ఎండిపోయిన ప్రతి ఎకరం వరి పంటకు 30 వేల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఐ (యం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివారం రోజున యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయిపల్లి గ్రామంలో ఎండిన వరి పంట పొలాలను సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఎండిపోయిన వరి పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి రైతులను అప్పుల ఊబిలోనుంచి బైటకు తీసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో, దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన



వ్యక్తం చేశారు.ప్రభుత్వం ముందు చూపు లేకుండా యాసంగి సీజన్ ప్రారంభంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతులు నేడు నష్ట పోయారని తెలియజేశారు.

మండలంలోని అనేక గ్రామాలలో పంట పొలాలు ఎండిపోయాయని తెలియజేశారు.అధికారులు యుద్ధప్రాతి పదికన మండల వ్యాప్తంగా పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులకు ఎకరాకు 30,000 రూపాయలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ (యం) మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి,గ్రామ శాఖ కార్యదర్శి ఇంజ లింగం గ్రామ శాఖ నాయకులు పసునూరి అశోక్, నేరడి భాస్కర్, వడ్లకొండ యాదగిరి , నేరడి శివ , వడ్లకొండ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# అడుగంటిన భూగర్భజలాలు... పట్టించుకోని అధికారులు

**ఎండిపోయిన పంటలకు నష్టపరిహారాన్ని చెల్లించాలి :సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్**

**తుర్కపల్లి, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండలంలోని వెంకటాపురం గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండిన వరి పంట పొలాలు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలసి పరిశీలన చేయడమైనది, ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి,పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో, దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందు చూపు లేకుండా,యాసంగి సీజన్ ప్రారంభంలో రైతులను అవేర్ నెస్ చేసి



ప్రత్యామ్నాయ పంటల సాగు చేసే టట్టు చేయలేకపోవడం, అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలు చేయకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు, అధికారులు యుద్ధప్రాతిపదికన గ్రా మాలను పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి , నష్టపోయిన రైతులకు ఎకరాకు 40000 ల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్య క్రమం లో సిపిఎం మండల నాయకులు గడ్డమీది నరసింహ తుటి వెంకటేశం నాగరాజు రైతులు అనిల్ కుమార్ వేముల దశరథ కొడపాక రాములు గుంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిలను ఎమ్మెల్యే పదవుల నుండి భర్తరాఫ్ చేయాలి

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్**

**తుర్కపల్లి, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిలను ఎమ్మెల్యే పదవుల నుండి భర్తరాఫ్ చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్ ని అగౌరవపరుస్తూ దళితుల పట్ల దొర అహంకారం ప్రదర్శిస్తూ అవమానిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ని అకారణంగా తొలగించారని అన్నారు. అసెంబ్లీలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని అగౌరవపరిచినందుకు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల బొమ్మ దగ్ధం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ఎలగల రాజయ్య, నాయకులు అయినాల మహేందర్ రెడ్డి ,పట్టు నాయక్, బోరెడ్డి హనుమంత రెడ్డి, పాంగల బాలకృష్ణ, దేవరుప్పల ఐలయ్య, గడ్డమీది నిఖిల్ గౌడ్ సోన్నాయిల



రఘు, పాముల రాజు, వీసం రాజయ్య , వల్లపు రమేష్, రామగొని వెంకటేష్ గౌడ్, సురేష్ నాయక్, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్ గౌడ్, ధూప్ సింగ్ నాయక్, ఎరుకల వెంకటేష్ గౌడ్, బాల మల్లు యాదవ్, విజయ్ నాయక్, తిరుపతి నాయక్, నరేందర్ చాడ , చాడ కరుణాకర్ రెడ్డి ,మన్నె మహేష్, గురు శ్రీశైలం, శ్రీకాంత్ నాయక్, బానోతు మహేష్, హనుమంతు నాయక్, శ్రీనివాస్ నాయక్, సుధాకర్ నాయక్ ,గుర్రాల కనకరాజు, బాలు నాయక్ ,తరుణ్, యాదగిరి, వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బజ్జూరి నరసింహ గారి కుమారుని వివాహము శ్రీ ఎం ఎస్ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పల్లివాడ గ్రామానికి చెందిన మంద చంద్రయ్య కుమార్తె వివాహము శ్రీ లక్ష్మీ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ గాదే పారిజాత జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ఎస్కే చాంద్



బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ల అశోక్ మాజీ ఉపసర్పంచులు బత్తిని మహేష్ నాంపల్లి లింగయ్య నాయకులు మారోజు అనంత చారి మామిళ్ళ కుమార్ ఆవెన గంటి నరసింహ పులిపలుపుల వీరస్వామి కళ్లెం స్వామి మంద ఉదయ్ కర్రె శీను నాగరాజు అశోక్ మత్స్యగిరి ప్రదీప్ శీను మల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది



**తుర్కపల్లి, మార్చి 16(వార్త వేదిక సూర్య):**
ఆదివారం రోజున తుర్కపల్లి జయం జే ఫంక్షన్ హాల్‌లో ముత్యాల సరిత కీర్తిశేషులు కృష్ణమూర్తి కుమారుడు కొంద్ర శ్రీలత శ్రీశైలం కుమార్తెను ఆశీర్వదించడానికి చిన్ననాటి స్కూల్ స్నేహితులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు స్కూల్ స్నేహితుల కూతురు కొడుకుని ఒకరికి ఒకరికి పెళ్లి చేసుకోవడం ఆనందంగా ఉందని స్నేహితు లు సంతోషించారు ఆశీర్వదించిన వారిలో పి జహంగీర్ గణేష్ కృష్ణమూర్తి ఉప్పలయ్య రాము శ్రీశైలం అశోక్ సంతోష్ మహేష్ అన్నపూర్ణ నవనీత సుజాత కృష్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'కోర్ట్' నన్ను గెలిపించింది..
# సినిమాని తెలుగు ప్రేక్షకులు గెలిపించారు

నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ 'కోర్ట్'- స్టేట్ వర్సెస్ ఎ నోబడీ'. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా ప్రిమియర్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్, హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఈ నేపథ్యంలో టీం సెలబ్రేషన్ ఆఫ్ ఆడియన్స్ వెర్డిక్ట్ ఈవెంట్ నిర్వహించింది. నాని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను ఈ రోజుదాక స్క్రిప్ట్, ప్రేక్షకులు.. ఈ రెండు విషయాలనే నమ్మాను. స్క్రిప్ట్ మా టీంని గెలిచింది. తెలుగు ప్రేక్షకులు సినిమాని గెలిపించారు. కోర్ట్ సినిమా నన్ను గెలిపించింది. ఈ సినిమా విషయంలో, టీం విషయంలో చాలా ప్రౌడ్ గా ఫీలౌతున్నాను. ఈ వీకెండ్ ఒక పండగలా గడిచింది. రానున్న రోజుల్లో కోర్ట్ పేరు మారుమ్రోగుతుంది. సినిమాని ముందుకు తీసుకెలుతున్న అందరికీ పేరుపేరునా థాంక్ యూ. జగదీష్ ని చూసిన వెంటనే నమ్మకం కుదిరింది. నేను మొదటి చూసినప్పుడు ఎలా ఉన్నాడో




పెద్ద బ్లాక్ బస్టర్ కొట్టి కూడా అంతే సింపుల్ గా వున్నాడు. ఇది గ్రేట్ క్వాలిటీ. ఇప్పటి నుంచే అసలు జర్నీ వుంటుంది. దినేష్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ఇచ్చాడు. ఈ కథలో విజువల్ చేసే మ్యాజిక్ ప్రతి ఫ్రేం లో కనిపిస్తుంది. ఆర్ట్ డైరెక్టర్ విట్టల్, ఎడిట్ కార్తిక్, మ్యూజిక్ విజయ్ అందరికీ థాంక్. విజయ్ మ్యూజిక్ ఈ సినిమాకి సూపర్ స్టార్. తన మ్యూజిక్ తో ఎమోషన్ తీసుకొచ్చాడు. నా ప్రొడక్షన్, వాల్ పోస్టర్ సినిమా టీం అందరికీ థాంక్ యూ. ప్రశాంతితో కలసి ఇలాంటి మంచి సినిమాలు చేయడం చాలా ఆనందంగా వుంది. దీప్తి అక్కకి ఈ సినిమాకి సంబధించి అన్ని అప్పగించాను. తను సినిమాని చాలా జాగ్రత్త చూసుకుంది. టీంకి ఒక అక్కలా అయిపొయింది. హర్ష గారు వెర్సటైల్ యాక్టర్. ఈ సినిమాలో పార్ట్ కావడం ఆనందంగా వుంది. రఘు ఈ సినిమాకి బలం. పూర్ణ చారి అమేజింగ్ లిరిక్స్ రాశారు. ప్రేమ పాట సగం ప్రమోషన్స్ చేసింది. రోషన్ శ్రీదేవి బ్యూటీఫుల్ గా పెర్ఫార్మ్ చేశారు. ప్రభావతి గారికి, సుధాకర్ గారికి నేను ఫ్యాన్ ని. రోహిణి గారు మా అమ్మ. ఆమెను చూస్తేనే బోలెడు పాజిటివిటీ వస్తుంది. శివాజీ గారు విజ్రుంభించి చేసిన సినిమాలో నేను పార్ట్ కావడం చాలా ఆనందంగా వుంది. దర్శి తెలుగు సినిమా నసీరుద్దిన్.

## 'కన్నప్ప' స్వగ్రామంలోని శివాలయాన్ని సందర్శించిన -విష్ణు మంచు

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న విడుదల చేయబోతున్నారు. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు రిలీజ్ చేసిన రెండు టీజర్‌లు, పాటలు సినిమా మీద అంచనాల్ని పెంచేసాయి. కన్నప్ప రిలీజ్ అయ్యేలోపు ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటానని విష్ణు మంచు చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా విష్ణు మంచు భక్త కన్నప్ప సొంతూరికి వెళ్లారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండలంలోని ఊటుకూరు గ్రామానికి వెళ్లారు. గ్రామస్థులు, ఆలయ సిబ్బంది విష్ణు మంచుకి, కన్నప్ప టీంకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ కన్నప్ప స్వగృహాన్ని సందర్శించారు. అక్కడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాన్ని అభివృద్ధి చేస్తానని కూడా విష్ణు మంచు హామీ ఇచ్చారు.

కన్నప్ప చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్, ప్రీతి ముకుందన్ వంటి వారు నటించారు. ఈ చిత్రానికి స్టీఫెన్ దేవస్సీ అందించిన పాటలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు శ్రోతల్ని అలరించిన సంగతి తెలిసిందే. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళీ, హిందీ భాషల్లో కన్నప్ప చిత్రాన్ని ఏప్రిల్ 25న భారీ ఎత్తున విడుదల చేయనున్నారు.



## వీర ధీర సూర టీజర్ మార్చి 27న థియేట్రికల్ రిలీజ్

చియాన్ విక్రమ్, సేతుపతి, చిత్తా సినిమాలతో పాపులరైన దర్శకుడు ఎస్.యు. అరుణ్ కుమార్ తో కలిసి హెచ్.ఆర్. పిక్చర్స్, రియా శిబు నిర్మించిన వీర ధీర సూర అనే రెండు భాగాల యాక్షన్, ఫ్యామిలీ డ్రామా కోసం చేతులు కలిపారు. ఇంట్రస్టింగ్‌గా ఈ చిత్రం యొక్క రెండవ భాగం మొదట మార్చి 27న విడుదల కానుంది. ఎన్.వి.ఆర్ సినిమా తెలుగు రైట్స్ ని సొంతం చేసుకోగా, నైజాం రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జరుగుతుంది. విక్రమ్ తన భార్య (దుషార విజయన్) కుమార్తెతో హార్ట్ ఫుల్ మూమెంట్స్ పంచుకునే ఫ్యామిలీగా ప్రజెంట్ చేస్తూ టీజర్ బిగెన్ అవుతుంది. ఒక క్రైమ్ లోకల్ ఫెస్టివల్ కు అంతరాయం కలిగించినప్పుడు ప్రశాంతత చెదిరిపోతుంది. విక్రమ్ ను ప్రతీకారం తీర్చుకునేలా చేస్తుంది. ఈ టీజర్ విక్రమ్ గతాన్ని కూడా పరిచయం చేస్తుంది. ఇందులో ఎస్.జె. సూర్యను మానిప్యులేటివ్ పోలీస్ పాత్రలో, సూరజ్ వెంజరమూడును టెర్రిఫిక్ గ్యాంగ్‌స్టర్‌గా ప్రజెంట్ చేశారు. విక్రమ్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. ఫ్యామిలీ మ్యాన్ గా, రివెంజ్ తీర్చుకునే ఇంటెన్స్ పర్సన్ గా రెండు కోణాల్లో ఆదరగొట్టారు. ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరమూడు పెర్ఫార్మెన్స్ కట్టుకున్నాయి. ఎస్.యు. అరుణ్ కుమార్ టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు, థ్రిల్లింగ్ యాక్షన్, ఇంటెన్స్ డ్రామా బ్లెండ్ చేశారు. తేని ఈశ్వర్ ఐ.ఎస్.సి. సినిమాటోగ్రఫీ ప్రత్యేకంగా నిలుస్తుంది, ప్రతి ఫ్రేమ్ ఎక్సయిటింగ్ గా వుంది. జి.వి. ప్రకాష్ కుమార్ మ్యూజిక్ విజువల్స్ ని మరింత ఎలివేట్ చేసింది.





## రాబిన్‌హుడ్ అద్భుతంగా వచ్చింది - హీరో నితిన్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై నిర్మిస్తోంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ భీమవరంలోని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ లో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో నితిన్ మాట్లాడుతూ..హాయ్ ఎస్ఆర్‌కెఆర్. మార్చి 28న అందరికీ హాలీడే ఇవ్వాలని కాలేజ్ ప్రిన్సిపాల్ గారిని కోరుతున్నాను(నవ్వుతూ). లేదంటే అందరూ మాస్ బంక్ కొట్టండి. మీ ఎనర్జీ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. ఇది మా రవి గారు చదువుకున్న కాలేజ్. ఇక్కడికి రావడం చాలా హ్యాపీగా వుంది. అందరూ రాబిన్ వుడ్ సినిమా చూడండి. మిమ్మల్ని డిస్సాపాయింట్ చేయదు. అందరికీ ఆల్ ది బెస్ట్'అన్నారు.

## మార్చి 21న "రాజుగారి దొంగలు"

లోహిత్ కల్యాణ్, రాజేష్ కుంచాడా, జోషిత్ రాజ్ కుమార్, కైలాష్ వేలాయుధన్, పూజా విశ్వేశ్వర్, టీవీ రామన్, ఆర్కే నాయుడు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రాజు దొంగలు. ఈ చిత్రాన్ని నడిమింటి లిఖిత సమర్పణలో హిటాసో ఫిలిం కంపెనీ బ్యానర్ పై నడిమింటి బంగారునాయుడు నిర్మిస్తున్నారు. దర్శకుడు లోకేష్ రనాల్ హిటాసో రూపొందిస్తున్నారు. ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని మార్చి 21న ప్రపంచం వ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా దర్శకుడు లోకేష్ రనాల్ హిటాసో మాట్లాడుతూ మంచి వైవిధ్యమైన కథతో సస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుందని, ఈ నెల 21న మీ ముందుకు తీసుకొస్తున్నామని తెలుగు ప్రేక్షకులందరు ఆదరించాలని అన్నారు.



## సుమారు 1000 కోట్ల రూపాయల నిధులతో ఏఎంఆర్పి ప్రధాన కాలువలు
# డిస్ట్రిబ్యూటరీల లైనింగ్ మరమ్మతులు పనులు చేపడుతున్నాం..

**ప్రస్తుతం ఉన్న పంట పొలాలన్నిటికీ వరి కోత వచ్చేవరకు సాగునీటిని అందిస్తాం.**

**రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 16(వార్త వేదిక సూర్య):** సుమారు వెయ్యి కోట్ల రూపాయల నిధులతో ఏఎమ్ఆర్ పి ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీల లైనింగ్, మరమ్మతు పనులను చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

ఆదివారం అయన ఎ ఎం ఆర్ పి ఆయకట్టు పరిధిలోకి వచ్చే కనగల్ మండల కేంద్రం సమీపం లోని మైల సముద్రం చెరువు వద్ద సాగునీటిని పరిస్థితిని పరిశీలించారు .

ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం అన్ని గ్రామాలకు సాగునీటిని ఇవ్వడం జరిగిందని ఏఎం ఆర్ పి కింద సుమారు 2 లక్షల 20,000 ఎకరాలకు గాను ఇప్పటివరకు రెండు లక్షల 15000 ఎకరాలకు సాగునీటిని ఇచ్చామని, అలాగే ప్రస్తుతం సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు సాగునీటిని అందిస్తామని, అందువల్ల రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టేందుకు 850 కోట్లు, మరో 350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతుకు టెండర్లు పిలవనున్నమని ,లైనింగ్ కార్యక్రమం 6 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌లో కంప చెట్లు తొలగించేందుకు తన సొంత నిధులతో 90 లక్షలు వెచ్చించి తొలగించడం జరిగిందని తెలిపారు. రైతులు కాలువలకు గండి కొట్టడం, మోటర్లు పెట్టడం వంటివి చేయవద్దని, ఆయకట్టు చివరి వరకు సాగునీటిని అందించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని, అప్పుడే చివరి భూములకు సాగునీరు అందుతుందని అన్నారు. ఆయకట్టు చివరిలో ఉన్న భూములకు సాగునీటిని అందించడంతో పాటు, పైన ఉన్న భూములలో రైతులు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున ఉపాధి హామీ పథకం కింద ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నామని వెల్లడించారు. ఇందుకు ఉపాధి హామీ పథకం కింద నిధులు



మంజూరు చేయడం జరుగుతుందని, ఫామ్ పాండ్ల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల బోర్లలో నీటి మట్టాలు పెరుగుతాయని అన్నారు. అలాగే వ్యక్తిగతంగా నీటి నిల్వ కట్టడాలతో పాటు ,ఇల్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకునే ముందుకొచ్చే వారికి ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేయడం జరుగుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మైల సముద్రం చెరువు ద్వారా గత సంవత్సరం ఒక ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, ఈ సంవత్సరం 80% సాగునీటితో నింపామని, తాగునీటితో పాటు, సాగునీటికి ఇప్పుడు ఇబ్బంది లేదని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మైల సముద్రం తూమును, నీటి సరఫరాను పరిశీలించారు. అనంతరం డి -25 కాలువను,6 ఎల్ కాలువను పరిశీలించి అక్కడ రైతులతో ముఖాముఖి మాట్లాడి కాల్వ చివరి భూముల వరకు సాగు నీరు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు .ఎక్కడ



పంటలు ఎండిపోవడం లేదని రైతుల ద్వారా నిర్ధారించుకున్నారు.


ఈనెల 28న సుమారు 74 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పునుగోడు, నర్సింగ్ బట్ల ,కంచనపల్లి, బక్కసాయి కుంట 4 కొత్త లిఫ్టులకు,అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిపిఓ వెంకయ్య ,ఇరిగేషన్, వ్యవసాయ, పోలీస్ , రెవెన్యూ, తదితర అధికారులు ఉన్నారు.

## దమ్ముంటే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై చర్చకు రావాలి

**బిఆర్ఎస్ దేవరకొండ యువజన నాయకులు షేక్ ఇస్మాయిల్**

**దేవరకొండ, మార్చి 16(వార్త వేదిక సూర్య):** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుచేయకుండా కాలయాపన చేస్తుందని కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు షేక్ ఇస్మాయిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ సర్కారుకు రైతులు అంటే గౌరవం లేదు మిర్చి రైతులకు మద్దతు ధర ఇవ్వాలనే సోయి లేదు మరొక వైపు పంటలు ఎండిపోతుంటే సర్కారుకు బాధలేదు.



అసెంబ్లీలో రైతు సమస్యలపై చర్చ చేయకుండా అసెంబ్లీ సమయాన్ని మొత్తం బి ఆర్ఎస్ పార్టీ నాయకులను తిట్టడానికే కేటాయిస్తున్నారాని పవిత్ర మైన అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడటం జర్నలిస్టులను బెదిరించడం లాంటి హేయమైన చర్యలు మానుకోవాలని సూచించారు దమ్ముంటే ఆరు గ్యారింటీ లపై రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు

రైతు భరోసా ఇవ్వరు రుణమాఫీ చేయరు పంట నష్టం ఇవ్వరుఅని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు

చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయాలనీ అన్నారు రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని అయినప్పటికీ రాష్ట్ర సర్కార్ కి ఎలాంటి బాధ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇదేనా కాంగ్రెస్ మార్క్ రైతు సంక్షేమ రాజ్యం అంటే అని ప్రశ్నించారు

రాజకీయ నాయకుల ఫ్యూచర్ గురించి కాదు రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించండి అని సూచించారు అసెంబ్లీలో తక్షణమే రైతు సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలనిబిఆర్ఎస్ నాయకు లను విమర్శ చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులు షేక్ ఇస్మాయిల్ హితువు పలికారు

# మాటిచ్చా.. ఎయిర్‌పోర్ట్ తెచ్చా

(మొదటి పేజీ తరువాయి)

పేపర్లు లీకైన చరిత్ర బిఆర్ఎస్‌ది అన్నారు. తాము ఉద్యోగాలిస్తుంటే కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ఒక్క సంవత్సరంలోనే రూ.21,600 కోట్లు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక ఎంఎల్ఎ కడియం శ్రీహరి ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు.

**విద్య, వైద్యానికి పెద్దపీట-మంత్రి కొండా సురేఖ**

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని మంత్రి కొండా సురేఖ అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో వరంగల్‌ను హైదరాబాద్‌తో సమానంగా అభివృద్ధి చేయాలన్నారు. రాణి రుద్రమ, సమ్మక్క-సారక్క ఏలిన ప్రాంతమని, వరంగల్‌ను పర్యాటకపరంగా మరింత తీర్చిదిద్దాలని సిఎంను కోరారు. కాంగ్రెస్ ఎప్పుడూ ఇచ్చిన మాట తప్పలేదని, ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు దృఢసంకల్పంతో ముందుకెళుతున్నారని అన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధే లక్షంగా కాంగ్రెస్‌లో చేరా-ఎంఎల్ఎ కడియం శ్రీహరి**

ఎంఎల్ఎ కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ప్రజల ఆదరాభిమానాలతో గెలిచిన తాను స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్షంగా కాంగ్రెస్‌లో చేరానని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒక్క సంవత్సరంలోనే రూ.800 కోట్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఈ పనులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, సిఎం ప్రత్యేక నిధులతో మరిన్ని ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. గత పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలే తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. రేవంత్‌రెడ్డికి టెస్ట్‌మ్యాచ్, వన్డే మ్యాచ్ అయిపోయిందని, బిఆర్ఎస్ నేతలతో టి20 మ్యాచ్ ఆడుతున్నారని వ్యాఖ్యానించారు.

**తెలంగాణను మోడల్‌గా తీర్చిదిద్దుతున్న సిఎం..-వరంగల్ ఎంపి కడియం కావ్య**

వరంగల్ ఎంపికడియం కావ్య మాట్లాడుతూ.. క్రీమీలేయర్‌ను తిరస్కరిస్తూ తీర్మానాన్ని పంపిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిది అన్నారు. బూటకపు గుజరాత్ మోడల్ కాకుండా తెలంగాణను మోడల్‌గా తీర్చిదిద్దుతున్నారని అన్నారు.

## 35 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు!

**నల్లగొండ టౌన్, (వార్త వేదిక సూర్య):** నార్కెట్ పల్లి మండలం అక్కినపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ని 1990-94 సంవత్సర 10వ తరగతి విద్యార్థుల సమ్మేళనం పట్టణంలోని కృతింగా రెస్టారెంట్లో కసిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి (చిన్న) ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా నా పుట్టినరోజు వేడుకలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగాల అనిల్ రెడ్డి, నాటి విద్యార్థులు బండారు సుధాకర్ రెడ్డి, ఎస్, కె జహంగీర్, పున్న అరుణ, వందనపు సుమతి, కాసర్ల రమాదేవి, బేబీ కంబమ్మ, ఊర్మిళ, శ్రీనివాసరెడ్డి, తడిసిన భూపాల్ రెడ్డి, కొండూరు యాదగిరి రెడ్డి, కోణం జయరాం తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**